GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX

Spot Speed NEWS

టి-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం...

epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 266 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 24-03-2025 | పేజీలు : 4

# ఔషధ జనిగలు

## మందులు విక్రయాల్లో మహా మాయ



4.5 కోట్ల నకిలీ మెడిసిన్స్ పట్టివేత( ఫైల్)



2024 లో ఖమ్మం లోనకిలి మందుల స్వాధీనం

- కిరాయి సర్టీ ఫికెట్లు
- అనర్హులు చేత అమ్మకాలు
- బ్రాండ్ పేరుతో బాధుడు



**టీ మీడియా,మార్చి 23,ప్రత్యేక ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ కార్డు లు తయారు చేసి,అందరు ఆరోగ్యంగ ఉంచే ప్రయత్నం లో ఉంది.మరోవైపు ఫార్మా చట్టాలకువిరుద్ధంగా రాష్ట్ర వ్యాపతంగా బ్లడ్ బ్యాంకు ముసుగు లొ జరుగుతున్న దందని టీ మీడియా బైట పెట్టింది.అదే డ్రగ్ కంట్రోల్ ఆధార్టీ కి చెందిన కొంత మంది అవినీతి పరాకాష్ట ప్రజారోగ్యం ముప్పు వాటిల్లు తొంది.మందుల దందా యదేచ్ఛగా సాగుతోం ది. ప్రజల ఆరోగ్యంతో మెడికల్ మాఫియా చెలగాటం ఆడుతోంది. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అనేది ప్రభుత్వంలోని ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ లోని స్వతంత్ర విభాగం. ఈ విభాగం లోని కొంతమంది, ముక్యంగ జిల్లా స్థాయి అధికారులు పని తీరు ఆ శాఖకు చెడ్డపేరుతేస్తున్నారు.

**- చీటీ లేకుండానే విక్రయాలు**

మందుల చీటి లేకున్నా ఫరవాలేదు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకపోయినా, మెడికల్ షాపు సిబ్బందే డాక్టర్లుగా వ్యవహరిస్తూ మనకున్న సమస్య చెప్తే చాలు వారే ముందులు ఇస్తున్నారు. ఆ మందు ఈ మందు అనే తేడా లేదు వారికి బ్రాండెడ్ పేంట నంబర్ 2, షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ కు చెందిన స మందులతోపాటు నకిలీ మందులను మెడికల్ దుకాణాలలో యధేచ్ఛగా అమ్ముతున్నారు. ముఖ్యం గా మందులను ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తూ రోగులను నిలువునా దోచుకుంటు న్నారు. అంతేకాకుండా రోగులు కొన్న మందులకు బిల్లు కూడా ఇప్పటం లేదు. రాష్ట్రం లోని చిన్న పట్టణం మొదలుకొని రాజధాని వరకు అన్ని మెడికల్ షాపుల్లో కొనసాగుతున్నా అడిగే నాథుడు కరువయ్యారు. నియంత్రణ అధికారు లు కోసం అంటూ స్థానిక యూనియన్ నాయకులు గ చలా మణి అవుతున్న కొంతమంది ప్రతి లైసెన్స్ దారుడు నుండి నెలవారి వసూళ్లు కొనసాగుతున్న ట్లు ఆరోపణలు ఉన్నాయి.రోగులను పరీక్షించి వ్యాధిని నిర్ధారించి వైద్యులు రాసిన మందుల చీటీ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వాలి అన్నది నిబంధన. ఎలాంటి ముందుల చీటీ లేకున్నా వేల రూపాయలు విలువ చేసే మందులను తనకున్న రోగం చెప్తే చాలు మ ందులు ఇచ్చేస్తున్నారు దుకాణదారులు. అలాగే వినియోగదారులకు అమ్మే మందులకు బిల్లులు ఇవ్వటం లేదు. ఒకవేళ ఆ మందులు వికటిస్తే తాము అమ్మలేదని బుకాయించ వచ్చన్న ఉద్దేశ్యంతో ఏ దుకాణంలోనూ బిల్లులు ఇవ్వడం లేదు. బ్రాండెడ్ ముసుగులో నాసిరకం డ్రగ్స్ లేకుండానే తక్కువ ఉత్పత్తి వ్యయంతో తయారు చేసిన సెరెండ్ క్వాలిటీ మందులను హెరీల్ సేల్ (మెడి కల్ ఏజెన్సీ) వ్యాపారులురిటైల్ వ్యాపారులకు అతి తక్కువ ధరకే అమ్ముతున్నారు.అసలు మందుల ధర కంటే ఈమందుల ధరలు దాదాపు 70 శాతం తక్కువ ధరకు మెడికల్ షాపులకు ఇస్తున్నారని, ఈ నాసీరకం మందుల ను షాపుల నిర్వా హకులు బ్రాండెడ్ మెడిసిన్ పేరుతో అధిక ధరలకు రోగులకు అంటగడుతూ లక్షలు వెనకే సుకుంటున్నారు. కొన్ని ఫార్మాఉత్పత్తి కంపెనీలు తాము తయారు చేసిన మందులను రోగులకు రాసేలా వైద్యుల కు, మందుల దుకాణాల నిర్వాహకులకు నజరానాలు ఇస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-కిరాయి సర్టిఫికెట్లు**

ఫార్మసీ సర్టిఫికెట్ లేకుండానే రాష్ట్రంలో వందల సంఖ్యలో మెడికల్ షాపులు నడుస్తున్నాయి. మెడికల్ షాపును నెలకొల్పాలంటే తప్పనిసరిగా ఔషధ నియంత్రణ శాఖకు దరఖాస్తు అలాగే మెడికల్ షాపు ఏర్పాటుకు ఫార్మసీ సర్టిఫికెట్ అవసరం ఉంటుంది. ఆసర్టిఫికెట్ ఆధార లగానే ఔషధ నియంత్రణ శాఖ అనుమతి ఇవ్వాల నేది నిబంధన. అయితే ఫార్మసీ సర్టిఫికెట్ లేకున్నా, ఇతరత్రా నిబంధనలు పాటించకున్నా అధికారులు మెడి కల్ షాపులకు లైసెన్సులు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.కొందరు ఫార్మసీ చదివాక ఉన్నత చదువులు చదివే వారి సర్టిఫికెట్లను అద్దెకు తీసుకుని వారి పేరుతో లైసెన్సు కోసం దరఖాస్తు చేస్తున్నారని, తీరా లైసెన్స్ వచ్చాక సదరు ఫార్మాసిస్టు మెడికల్ షాపులో తప్పనిసరి గా ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ ఫార్మాసిస్టుకు బదులు ఇతర వ్యక్తులు, మెడికల్పై ఎలాంటి అవగాహన లేని వారు షాపుల్లో దర్శనం ఇస్తున్నారు. ఇదంతా తెలిసిన డ్రగ్ అధికారులు లైసెన్సు ఇచ్చాక ఆ షాపులపై ఎలాంటి పర్యవేక్షణ చేయకపోవడం వల్లే మెడికల్ మాఫియా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి. అధికారుల అవినీతి పల్ల మరి కొందరు మెడికల్ షాపుల నిర్వాహ కులు తమనెవరు అదుగుతారన్న దైర్యంతో మెడికల్ షాపుకు లైసెన్సు తీసుకుని అందులోనే మెడికల్ అండ్ జనరల్ షాపులను సైతం సదువుతున్నారు.

**- బడా ఫార్మసీల సిండికేట్లు.**

మెడికల్ షాపుల దోపిడీ ఒకలా ఉంటే.. బడా ఫార్మసీల పేరుతో కొన్ని బ్రాంచులను నెలకొ ల్పుతూ మరొకమైన దోపిడీకి తెరలేపారు. సాధారణంగా మెడికల్ షాపుల్లో ఎంఆర్పి ధరల కంటే ఎక్కువకు మందులు విక్రయిస్తుంటే బడా ఫార్మసీల నిర్వాహకులు రాయితీల పేరుతో దోపిడీ చేస్తున్నారు. ముఖ్యంగా ఈ బ్రాంచుల్లో సైతం ఫార్మసీ చేసిన వారితో ముందుల విక్రయాలు జరపకుండా స్థానికంగా ఉన్న నిరుద్యోగులను అతి తక్కువ వేతనాలకు నియమించురుని ఇటు ఔషధాలపై అటు ఉద్యోగుల జీతాలపై రెండు విధాలుగా ఆదాయం సమకూర్చుకుంటుండగా, అటు కంపెనీలు, ఇటు ఉద్యోగులు కలిసి ప్రజలను దోచుకుం టున్నారు. వీటిలో ఆదాయం ఎక్కువగా వస్తుండడంతో ఒకప్పుడు పెద్ద నగరాలు, పట్టణాలకే పరిమితం అయిన ఫార్మసీ దుకాణాలు ప్రస్తుతం గ్రామీణప్రాంతాల్లోనూ ప్రారంభించి పల్లె ప్రులను రాయితీల పేరుతో ఆకర్షిస్తూ నిలువు దోపిడీకి గురిచేస్తున్నారు...? వీటిపై పర్యవేక్షణ చేయాల్సిన డ్రగ్ అధికారులు విధులలో ఉండటం లేదు.

**-బ్రాండ్ పేరుతో బాధుడు**

మందుల కొనుగోలుదారులకు రాయితీ కార్డులు ఇస్తూ కార్డు ఉన్నవారికి రాయితీ ప్రకారం మందుల విక్రయాలు జరుపుతున్నారు. ఇందులో భారీ మోసమే ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. వివిధ కంపెనీల బ్రాం బెడ్ పేరు చెప్పి రెండో రకం మందులను, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలు నిర్ణయించి అందులో10,20శాతం రాయితీలను ప్రకటించి రోగులను మబ్య పెడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఇందులో పనిచేసే ఉద్యోగులు ఆస్తమానం కంప్యూటర్ పని చేయడం లేదని, డబ్బులు చెల్లించి మందులు తీసుకోవాలని చెప్పి మందుల ధరలో 10శాతం చొప్పున ఇస్తూ తరువాత వెయ్యి దాటాక అందులోకంపెనీద్వారా వచ్చే 20,30శాతంపర్సంటేజీని కజేస్తున్నారు అన్న విమర్శలు ఉన్నయి.ఇకనైనా రాష్ట్ర స్థాయి అధికారులు జోక్యం చేసుకొని అకస్మిక తనిఖీలు చేసి ప్రజరోగ్యం పటిష్ట పర్చాలి.

# నవమికి సీఎం సారొస్తారు..

- అంచనాకు మించి భక్తులు
- భారీ ఏర్పాట్లు చేయండి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**టీ మీడియా,మార్చి23,భద్రాచలం :** ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని , ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్ డబ్ల్యు ఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు నవమి వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... శ్రీరామనవమి, పట్టాభిషేకానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ అన్ని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి అధికంగా ఉన్నందున మంచినీటి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేయాల న్నారు. స్నానఘట్టాలను, ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీలైనన్ని ఎక్కువగా ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కల్యాణం అనంతరం స్వామి వార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శన భాగ్యం కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ కు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా ముందుగానే ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచుకుని నవమి ఉత్సవాలను అట్టహాసంగా జరపాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్‌పై వెళ్లి ఆకస్మిక తనిఖీ..

- కలెక్టర్‌ను చూసిన జనం ఫిదా



**టీ మీడియా, మార్చి 23, మెదక్:** చిన్న ప్రభుత్వ ఉద్యోగం రాగానే కొంతమంది మామూలుగా ఫీల్ కారు. ఇక వారి స్టయిల్ హద్దు అనేది ఉండదు. కానీ ఎప్పుడు బిజీగా ఉండే ఓ జిల్లా కలెక్టర్.. తన సింపుల్ సిటీ అంటే ఏంటో చూపించాడు. తన భార్యతో కలిసి ఒకటి కాదు రెండు 20 కిలోమీటర్ల మేర సైకిల్ తొక్కారు. మెదక్ నుండి రామయంపేట వరికు సైకిల్ తొక్కుతూ వెళ్లారు. రిటర్న్‌లో సాధారణ వ్యక్తిలాగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.మెదక్ జిల్లా రామాయంపేటలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పర్యటించారు. ఆదివారం(మార్చి 23) ఉదయం మెదక్ జిల్లా కేంద్రం నుండి 20 కిలోమీటర్ల మేర సైకిల్ పై ప్రయాణం చేసిన కలెక్టర్ రామయంపేట ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించారు. మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిశీలించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం ఆర్టీసీ బస్సులో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందుతున్న సేవలను అడిగి తెలుసు కున్నారు జిల్లా కలెక్టర్ రాహుల్. తిరిగి మెదక్‌కు సామాన్య ప్రయాణికుడి లాగా తన భార్యతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి మెదక్ వెళ్లారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందున మహిళలు 70% మేర ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నారని తెలిపారు. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఏది ఏమైనా ఓ జిల్లా కలెక్టర్ ఇలా సైకిల్ పై రావడం.. మళ్ళీ బస్సులో అందరితో కలిసి సింపుల్ గా వెళ్లడం చూసి అందరూ షాక్ అయ్యారు.

## పోలీసులు రిటైర్ అయినా

# వదలిపెట్టం

- కేటీఆర్ మాస్ వార్నింగ్



**టీ మీడియా, మార్చి 23, కరీంనగర్:** రాష్ట్రంలో ఏ రైతును కదిలించినా ?కన్నీళ్లే వస్తున్నాయని.. అందరికీ కేసీఆర్ గుర్తుకొస్తున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. కరీంనగర్ బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ కామెంట్స్ చేశారు. కార్యకర్తల్లో ధైర్యం నింపుతూనే.. పోలీసులకు ఇన్‌డైరెక్టుగా వార్నింగ్ ఇచ్చారుఏడాదిలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పదేళ్లలో కేసీఆర్ చేసిన పనులనే ప్రజలు చెప్పుకుంటున్నారన్నారు. తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దేనని జోస్యం చెప్పారు. 75ఏళ్ల దేశ చరిత్రలో కేసీఆరే నెంబర్ వన్ సీఎం అన్నారు కేటీఆర్. సీఎంగా కేసీఆర్ ఫెయిల్ కాలేదన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ మోసాల గురించి ముందే చెప్పారన్నారు. ఆయన మాటలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో స్థానిక నాయకత్వం విఫలమైందన్నారు.సీఆర్ కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తామని అత్యాశ చూపి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు కేటీఆర్. కరీంనగర్ గడ్డ.. గులాబీ పార్టీ అడ్డా అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదింది కరీంనగరేనన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అన్నారాయన. కార్యకర్తలను వేధించేవారి భరతం పడతామన్నారు కేటీఆర్. కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టిన పోలీసులు రిటైర్ అయినా.. విదేశాల్లో ఉన్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తాను కేసీఆర్ అంత మంచోడిని కాదని.. ఎవ్వరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు.కేసులను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు కేటీఆర్. వారికి తప్పకుండా పదవులిచ్చే బాధ్యత తనదేనన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు క్యాడర్ భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ఆఖరికి బీఆర్ఎస్ పోరాడితేనే పంటలకు నీళ్లిచ్చిరన్నారు. రేవంత్‌కు మూటలు మోయడం తప్ప పాలన చేతకాదని విమర్శించారు కేటీఆర్. ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతం ఇస్తున్నామని చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్.. 5 డీఏలు బాకీ ఉందని ఆరోపించారు.

## ఇన్నర్ రింగ్‌రోడ్డు పనులకు మోక్షం

-ఏప్రిల్ నుంచే పనులు ప్రారంభం

3లో..

## తెలంగాణలో మళ్లీ బర్డ్ ఫ్లూ

-కోళ్లను పూడ్చేసిన అధికారులు

4లో..



## గవర్నమెంట్ టీచర్లే టార్గెట్

**- 8మందిని పెళ్లి చేసుకున్న కేటుగాడు**

**టీ మీడియా, మార్చి 23, లక్నో:** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ వ్యక్తి నిత్య పెళ్లికొడుకు అవతారం ఎత్తాడు. ఏకంగా 8 మంది ప్రభుత్వ మహిళా టీచర్లను పెళ్లి చేసుకుని మోసం చేశాడు. వారిలో ఎక్కువ మందిని భారీ మొత్తంలో బ్యాంకు రుణాలు తీసుకునేలా ప్రేరేపించి, ఆ డబ్బుతో పారిపోయాడు. ఈ క్రమంలో కోట్లాది రూపాయలు సంపాదించాడు.

**పోలీసులను ఆశ్రయించిన బాధితులు**

నిత్య పెళ్లి కొడుకు చేతిలో మోసపోయిన ఇద్దరు ప్రభు త్వ మహిళా టీచర్లు సోన్ భద్ర పోలీసులను శుక్రవారం ఆశ్రయించారు. రాజన్ గహ్లోత్ అనే వ్యక్తి తమను మోసం చేశాడని ఫిర్యాదు చేశారు. అతడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమతో పాటు మరో ఆరుగురు ఇతర మహిళలను వివాహం చేసుకుని, వారి దగ్గర డబ్బుతో పారిపోయాడని మహిళలు ఆరోపించారు.

**ఆన్‌లైన్ పోర్టర్‌లో పరిచయం**

2014లో ఆన్‌లైన్ వివాహ పోర్టల్ ద్వారా తనకు గహ్లోత్ పరిచయం అయ్యాడని అంబేద్కర్ నగర్?కు చెందిన ఓ ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయురాలు పోలీసులకు చెప్పారు. "గహ్లోత్ తనను తాను ప్రభుత్వ ఉద్యోగిగా పరిచయం చేసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరం వివాహం చేసుకున్నాం. మెల్లగా తనపై నాకు నమ్మకం కలిగేటట్లు చేశాడు. 2016లో కొంత భూమి కొని ఇల్లు కట్టుకుందామన్నాడు. రూ.40 లక్షల బ్యాంకు రుణం తీసుకోవాలని నన్ను ఒత్తిడి చేశాడు. లోన్ అమౌంట్ అందిన వెంటనే పరారయ్యాడు. 2020లో అంబేద్కర్ నగర్ పోలీస్ స్టేషన్?లో అతనిపై ఫిర్యాదు చేశా" అని మహిళా టీచర్ వ్యాఖ్యానించారు.

**ఎక్సైజ్ శాఖ ఆఫీసర్‌గా**

మోసగాడు 2019లో తనను కలిశాడని మరో మహిళ టీచర్ పోలీసులకు చెప్పుకొచ్చారు. తనను తాను ఎక్సైజ్ శాఖ అధికారిగా పరిచయం చేసుకున్నాడని తెలిపారు. అతని ఉచ్చులో పడి వివాహం చేసుకున్నానని పేర్కొన్నారు. 2022లో ఇల్లు కట్టుకోవడానికి రూ.42 లక్షలు లోన్ తీసుకునేటట్లు చేశాడని, ఆ నగదుతో పరారయ్యాడని వెల్లడించారు. కాగా, ఆమెకు ఒక మగబిడ్డ కూడా ఉన్నాడు.

**పరారీలో నిందితుడు**

అంబేద్కర్ నగర్, సంత్ కబీర్ నగర్, గోరఖ్‌పూర్, వారణాసి, సోన్‌భద్రకు చెందిన ప్రభుత్వ మహిళా టీచర్లను నిందితుడు మోసగించాడు. బాధిత మహిళల ఫిర్యాదు మేరకు నిందితుడు రాజన్ గహ్లోత్?పై కేసు నమోదు చేసినట్లు సోన్?భద్ర అదనపు ఎస్పీ కల్లూ సింగ్ తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు.

# మతోన్మాదం పై పోరాడుదాం

- సిపిఐ(ఎం) నేతలు పోతినేని సుదర్శన్ రావు



**టీ మీడియా ,మార్చి 23, వైరా:**
అతి పిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదం పై పోరాడుతామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా ఆదివారం వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వద్ద జరిగిన వర్ధంతి సభలో పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంతో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొణిజర్ల, వైరా మండలాల కార్యదర్శులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు మచ్చా మణి, తోట నాగేశ్వరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్, గుడిమెట్ల రజిత, మాగంటి తిరుమలరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, కొంగర సుధాకర్, చింతనిప్పు నరసింహారావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహనరావు, హరి వెంకటేశ్వరావు, మల్లేంపాటి రామారావు, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, కామినేని రవి, గుమ్మా నరసింహారావు, రాచబంటి భత్తిరన్న, షేక్ నాగుల్ పాషా, మోత్కూరు వెంకటేశ్వరరావు, మేడా శరభంది, కారుమంచి జయరాజు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కురుగుంట్ల శ్రీనివాసరావు, షేక్.మజీద్ బి, షేక్.షైనాబీ, షేక్.రేహణ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యుడు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ

- కూనంనేని సాంబశివరావు

**టీ మీడియా, మార్చి 23, వనపర్తి బ్యూరో :**
సూర్యుడు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటించారు. ఆదివారం దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన సిపిఐ శత జయంతి సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొందరు కమ్యూనిస్టు పార్టీల పని అయిపోయిందని అంటున్నారని, ప్రజా సమస్యలు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీకి అంతం లేదన్నారు. అధికారం కోసం రోజుకో పార్టీ మారే వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, కమ్యూనిస్టు పార్టీలను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో అధికారం లేకపోయినా సిపిఐ వందేళ్లుగా సజీవంగా ఉందన్న విషయం వారు తెలుసుకోవాలన్నారు. దేశంలో జనతా పార్టీ, లోక్ దళ్, స్వతంత్ర పార్టీ అధికారంలో కొంతకాలం ఉన్నాయని, అధికారం పోగానే కనుమరుగయ్యాయని విమర్శించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లు హిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయం చేయటం నీచమన్నారు. రాముడు హిందూమతం 500 ఏళ్ల కింద పుట్టిందని, బిజెపి వందేళ్ళ క్రితం పుట్టిందని, బిజెపి లేకముందు ప్రజలు రామున్ని దేవున్నిగా కొలిచారని, హిందూ మతాన్ని ఆచరించారని గుర్తు చేశారు. ప్రజలు గమనించాలన్నారు. కష్టజీవుల కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతోందని, సంపన్న వర్గాల వారు ఉండే బిజెపి, కాంగ్రెస్ పార్టీ నేతలకు కమ్యూనిస్టు పార్టీలు అంటే కంటగింపు అన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ తదితర పార్టీలు కమ్యూనిస్టు పార్టీని వాడుకొని మోసం చేశారని విమర్శించారు. మోసపోవటం కమ్యూనిస్టు పార్టీల వంతైందన్నారు. పెద్ద దొంగ కంటే చిన్న దొంగ



మేలు అన్నట్టు బిజెపి, బీఆర్ఎస్ లు అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టా మన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దోచుకుందని విమర్శించారు. ఇప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కాంగ్రెస్పై విమర్శల దాడి చేయటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్తో పొత్తులు శాశ్వతం కాదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులు సొంతంగా పోటీ చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలను ఆదరించి అభిమానించే వారు కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ మాట్లాడుతూ బిజెపి మతతత్వ విధానాలను తిప్పి కొట్టాలన్నారు. దేశ సంపదను సంపన్నులకు దోచిపెడుతోందన్నారు. సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు అధ్యక్షత వహించారు. సభకు ముందు వనపర్తి శ్వేతా నగర్ సిపిఐ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌక్ రాజీవ్ చౌక్ ఇందిరాపార్క్ వివేకానంద చౌక్ మీదుగా దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వరకు ఎర్రజెండాలు ఎర్ర చీరలు కండువాలు ధరించి డప్పు వాయిద్యాలతో మహిళలు నృత్యం చేస్తూ, పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, అబ్రహం, మోష, రాబర్ట్, గోపాలకృష్ణ, శ్రీహరి,ఎత్తం మహేష్, రవీందర్, కృష్ణవేణి, గీత, కుతుబ్, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**టీ మీడియా, మార్చి 23, మేడ్చల్ :**
చింతల్ డివిజన్ -128 రంగా నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి వెల్ఫేర్ అసోసియేషన్ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై శ్రీ సీతారామాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ స్వామివారి దర్శనం, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి జన్ను లక్ష్మణ్ రావు, కోశాధికారి సరోజ, సత్యనారాయణ, రాం ప్రసాద్,గుమ్మడి రామకృష్ణ, ఆనంద్,కరుణాకర్, ఎల్లప్ప, హన్మంత్ రావు, రాఘవులు, శాంత, పద్మజా రెడ్డి, దుర్గయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మరియు కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై మాట్లాడితే ఊరుకునేది లేదు

- దిష్టిబొమ్మను తగలబెట్టిన కాంగ్రెస్ శ్రేణులు



**టీ మీడియా,మార్చి 23,గోదావరిఖని :**
రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరిఖని పట్టణ చౌరస్తాలో ఎన్ఎస్యుఐ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మహంకాళి స్వామి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాంతాన్ని దోచుకుతిన్నారే గాని అభివృద్ధి చేసింది ఏం లేదన్నారు. సుమారు 500 కోట్ల నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పై మాజీ సీఎం కేసీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోమన్నారు. గోదావరి గోస పేరుతో పాదయాత్ర చేస్తే ప్రజలు సహించరన్నారు. కాసుల కోసం కక్కుర్తి పడిన బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులను కోట్లాది రూపాయలు దండుకున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పినప్పటికీ నాయకులకు సిగ్గు లేదన్నారు. 119 నియోజకవర్గాలలో రామగుండం నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్న మక్కాన్ సింగ్ పై అవాకు లు చివాకు లు చేస్తే ఖబర్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## భగత్ సింగ్ ఆశయాలు సాదిద్దాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి స్వామి

**టీ మీడియా,మార్చి 23,గోదావరిఖని :**
సుందరయ్య విజ్ఞాన కేంద్రం కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ ల 94 వ వర్ధంతి సభ ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేల్పుల కుమారస్వామి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భగత్ సింగ్ చిత్ర పటానికి పూమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుకె.శివ కుమార్, ఎం.రాజన్న,ఎం.దీప, టి.సుజాత లతోపాటు సభ్యులు మల్లయ్య, ఉషాశ్రీ,రజియా సుల్తానా, వాణి,ఇంద్ర, సుగుణమ్మ, దివ్య,రజిత, భాగ్య లక్ష్మి, వరలక్ష్మి,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

**టీ మీడియా, మార్చి 23,సింగరేణి(కారేపల్లి):**
రంజాన్ పండగ పురస్కరించుకొని ముస్లిం నిరుపేదలకు పండుగ నిత్యావసర వస్తువుల సామాగ్రిని బిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ ఆదివారం పంపిణీ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలో గల గౌసుద్దీన్ నివాసంలో సుమారు 152 పేద ముస్లిం కుటుంబాలకు విశ్రాంత ఉపాధ్యాయుడు, ముస్లిం పెద్ద మహమ్మద్ బాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు సాహెబ్ మాట్లాడుతూ..మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకమని వివరించారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ మాజీ వార్డు సభ్యులు చాంద్ మియా, ఉద్యమకారుడు సోమందుల నాగరాజు, ఖలిలుల్లా ఖాన్, సద్దాం, ఫిరోజ్, ముస్తఫా, మోసిన్, హజార్, అబ్దుల్ వాహెబ్, షేక్ ఆసిఫ్, తోహిన్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాం

- ఏఐఎస్ఎఫ్ నాయకులు




**టి మీడియా, మార్చి 23, పినపాక ప్రతినిధి:**
దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులో ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ఆశయాలను కొనసాగిస్తామని ఏఐఎస్ఎఫ్, సిపిఐ నాయకులు అన్నారు. ఆదివారం అశ్వాపురం మండలంలోని సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు, మేలపూర సురేందర్ రెడ్డి,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, రాయపూడి రాజేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏవైఎఫ్ మండల నాయకులు, రెడ్డిబోయిన వెంకట్, నరసింహ యాదవ్, వంశీ అధ్యక్షులు మంజునాథ్, రాధా, జ్యోతి, సంధ్య, పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ అండ్ సెర్చ్

- డిఎస్పీవెంకటేశ్వరావు



**టీ మీడియా, మార్చి 23, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ,ఎం. క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ఆధ్వర్యంలో సీఐలు - 02, ఎస్సైలు - 12 మంది మొత్తం 88 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి టౌన్ పోలీస్టేషన్ పరిధిలోని రాంనగర్ కాలనీలలో పోలీసులు అదివారం ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించి సుమారు 300 ఇళ్లను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని నెంబర్ ప్లేట్ లేని మొత్తం 66 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వనపర్తి టౌన్ పోలీస్టేషన్ కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కాల , గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా,గుట్కా, గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు ఇన్సూరెన్స్ గడువు ముగిషాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్న పిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి. ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ, ఎం, కృష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబు, వనపర్తి పట్టణ ఎస్సై , హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్, మహిళ కానిస్టేబుళు ,, హోంగార్డ్స్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లివార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చి 22, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్ చెరువు లాల్ సాబ్ గూడలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి 14వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ లక్ష్మణ్, సభ్యులు యాదయ్య, బాల చిత్తారి, నగేష్, కృష్ణ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.


## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

- కోలన్ హన్మంత్ రెడ్డి



**టీ మీడియా, మార్చి23, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ బి ,ఎస్ ,ఆర్ ,విల్లాస్ లో మౌలిక సదుపాలయాలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆదివారం రోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమ్యసలు పై వినతిపత్రం ఇచ్చి వినపించుకోగా అంతరం హన్మంతన్న సదరు కమీషనర్ తో మాట్లాడి వీలైనంత త్వరలో సీసీ రోడ్ మరియు డ్రైనేజీ స్పెషల్ ఫండ్స్ ద్వారా వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగ రావు, బి.ఎస్.ఆర్,స్ శ్రీహరి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డిఉపాధ్యక్షులు వేణు గోపాల్ , జనరల్ సెక్రటరీ వెంకట్ రెడ్డి , రాజ్ కుమార్ ,సురేష్ కుమార్ ,రామ రావు ,అవినాష్ రెడ్డి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ కొలన్ హన్మంత్ రెడ్డి



**టీ మీడియా, మార్చి 23, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరధిలోని చింతల్ చెరువు లోని శ్రీశ్రీశ్రీ కోట గుట్ట పెద్దమ్మ తల్లీ బోనాలు ఉత్సవలు సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి ,గణేష్ నరేష్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## వెంకటాపురం అభివృద్ధికి కాంగ్రెస్ నేత కృషి

### త్వరలో శంకుస్థాపన

**టీ మీడియా,మార్చి 23, ముదిగొండ**
మండలంలోని వెంకటాపురం గ్రామ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుచ్చిరామయ్య గారు ఈ రోజు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారిని కలిసి, గ్రామానికి అవసరమైన కీలక అభివృద్ధి పనుల గురించి వివరించారు.
ఈ సమావేశంలో యడవల్లి లక్ష్మీపురం వద్ద మంగాపురం మేజర్ కాలువ పై బ్రిడ్జి నిర్మాణం, గ్రామంలో ఒక కిలోమీటర్ సీసీ రోడ్డు నిర్మాణం(కందుల బాలచందర్ ఇంటి నుండి - జక్కుల మాల్సూర్ ఇంటి వరకు), అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, స్మశాన వాటిక నిర్మాణం మరియు దానికి రోడ్డు సౌకర్యం గురించి వివరించి వినతి పత్రం అందించారు. ఈ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు సానుకూలంగా స్పందిస్తూ, అన్ని అనుమతులు త్వరలో మంజూరు చేసి, పనులకు శంకుస్థాపన కూడా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

## దేశం గొప్ప మహా మేధావులను కోల్పోయింది

- భగత్ సింగ్ వర్ధంతి సభ




**టీ మీడియా, మార్చి 23,సింగరేణి(కారేపల్లి) :**
దేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావులను దేశం కోల్పోయిందని పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోతు అజయ్ అన్నారు. పి డి యస్ యూ, పి వై ఎల్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సింగరేణి మండలం గాంధీనగర్ లో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్, పీవైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాకేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి దేవా, నాయకులు నరేందర్, ఈసాల జంపన్న, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


**న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో**
సిపిఐ(ఎంఎల్) నూడెమోక్రసీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సభ ను ఆదివారం కారేపల్లి మండలం పేరేపల్లి లో నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజా సమస్యలపై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు చేద్దామని ఎన్డీ మండల కార్యదర్శి వై ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ,ఆలెం చంద్రయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో పూజలు నిర్వహించిన మాజీ మంత్రి



**టీ మీడియా, మార్చి 23, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ కౌకూరు మస్తాన్ దర్గాలో రాయిగడ్డ(వనపర్తి)కి చెందిన తైలం.రమేష్ చేసిన కందూర్ కార్యక్రమములో మాజీ మంత్రి సింగిరెడ్డి. వాసంతి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముస్లిం పెద్దలు సాదరంగా మాజీ మంత్రి దంపతులను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి నిరంజన్ రెడ్డిని సన్మానించిచారు.

## నేడు రామాలయంలో 16 రోజుల పండుగ



**టి మీడియా, మార్చి 23, పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంటలో మార్చి 9న శ్రీ సీతా లక్ష్మణ హనుమంత్ సమేత శ్రీ రామచంద్ర స్వామి వారి దేవాలయం నందు ప్రాణప్రతిష్ఠ,మరియు శాంతి కళ్యాణం జరిగి 16 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, మన గ్రామ అల్లుడు మరియు కూతురికి 16 రోజుల పండుగ వేడుకలో భాగంగా, మన స్వామివారు అమ్మవారికి పుస్తెలు మార్చుట, యజ్ఞోపవీత మార్చుట, మాంగల్యపూజ , స్వామి వారికి పుష్పాలు, తులసిదళాలతో పుష్పకాండ స్వామి వారికి అమ్మవారికి సారె పెట్టి ఒడినింపుట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి అమరవాది రాహులా చార్యులు తెలిపారు. సాయంత్రం 7 గంటలకు నక్షత్ర హారతి నిర్వహిస్తామని అన్నారు. ఈ దైవ కార్యక్రమంలో భక్త జనులంతా పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. కార్యక్రమంలో పాల్గొనే భక్తులు తీసుకు రావల్సిన సామాగ్రి,అమ్మవారికి ఒడినింపుట కొరకు పండ్లు ,చలివిడి,ఏదైనా ఒకరకం పిండివంట ,తులసిదళాలు, స్వామి వారికి వస్త్రాలు సమర్పించదలచుకుంటే నూతన వస్త్రాలతో రావాలని తెలిపారు.

# ఉల్లిపాయలపై ఎగుమతి సుంకం ఉపసంహరణ

**టీ మీడియా,మార్చి23, న్యూఢిల్లీ:** ఏప్రిల్ 1నుండి అమల్లోకి రానున్ ఉల్లిపాయలపై20శాతం ఎగుమతి సుంకాన్ని ఉపసంహరించు కుంటున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఎగుమతులను పెంచడం, ధరలను స్థిరీకరించడం లక్ష్యంగా సుంకాన్ని ఎత్తివేసినట్లు శనివారం రెవెన్యూ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ( 2023 డిసెంబర్‌లో విధించిన) కేంద్రం గతేడాది మేలో రద్దు చేసిన సంగతి తెలిసిందే. కానీ 40శాతం ఎగుమతి సుంకంతో పాటు టన్నుకు 550 డాలర్ల కనీస ఎగుమతి ధర (ఎంఇపి)ని ప్రవేశపెట్టింది. గతేడాది సెప్టెంబర్‌లో ఎగుమతి సుంకాన్ని 20 శాతానికి తగ్గిస్తూ, ఎంఇపిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరిమితులతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉల్లి ఎగుమతులు 1.16 మిలియన్ టన్నులకు మాత్రమే చేరుకున్నాయి. గతేడాది ఉల్లి ఎగుమతులు 1.71 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ 473.7 మిలియన్ డాలర్ల విలువైన ఉల్లిని ఎగుమతి చేసింది. ముఖ్యంగా బంగ్లాదేశ్‌కు %-% 40శాతం, మలేషియా 14 శాతం, శ్రీలంక 10 శాతం, యుఎఇ 9శాతం, నేపాల్ 4 శాతం,



ఇతర పొరుగు రాష్ట్రాలకు 18శాతం ఎగుమతి అయ్యాయి. అయితే 2023 డిసెంబర్‌లో భారత ప్రభుత్వం ఎగుమతి నిషేధం విధించిన తర్వాత, నెలవారీ ఉల్లి ఎగుమతుల విలువ 2023 నవంబర్‌లో 100 మిలియన్ డాలర్ల నుండి 2024 జనవరిలో కేవలం 11 మిలియన్ డాలర్లకు పడిపోయింది. దీంతో పాకిస్థాన్ మార్కెట్ వాటా నష్టపోయింది. మార్కెట్లోకి రబీ పంట రాకతో, పెరిగిన సరఫరా ధరలను మరింత తగ్గించే అవకాశం ఉందని, ఇది రైతుల ఆదాయాలను తగ్గించి, మరింత ఇబ్బందులకు గురిచేస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

ఎగుమతి సుంకం తొలగింపు చర్య ధరలలో తగ్గుదలను నివారిస్తుందని, ఎగుమతులను పెంచుతుందని మరియు మార్కెట్లో స్థిరత్వాన్ని నిర్ధారిస్తుందని లాసల్గావ్‌లోని వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ (ఎపిఎంసి) డైరెక్టర్ జయదత్ హెూల్కర్ పేర్కొన్నారు. శనివారం ఉల్లి రిటైల్ ధర కేజీ రూ.30కి తగ్గిందని, గత నెల కేజీ రూ.40గా ఉందని వినియోగదారుల వ్యవహారాల విభాగం పేర్కొంది.

2024-25 పంట సంవత్సరానికి రబీలో ఉల్లి ఉత్పత్తి గతేడాది పంట సంవత్సరం కంటే 22.7 మెట్రిక్ టన్నులు (18 శాతం ఎక్కువ) అధికంగా ఉంటుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. భారతదేశ మొత్తం ఉల్లి ఉత్పత్తిలో రబీ ఉల్లి పంట వాటా 70-75 శాతం వాటా కలిగి ఉంది. అక్టోబర్‌లో ఖరీఫ్ పంట వచ్చేవరకు సరఫరాను స్థిరంగా ఉంచుతుంది. అధిక తేమ స్థాయిలను కలిగి ఉండే ఖరీఫ్ ఉల్లి పంట మొత్తం ఉత్పత్తిలో 25 శాతం మాత్రమే వాటా కలిగి ఉంటుంది. దీంతో మార్చి వరకు దేశీయ డిమాండ్‌కు అనుగుణంగా నేరుగా మార్కెట్‌కు తరలిస్తారు.

## రిజర్వేషన్ ల అభినందన సభ

**టీ మీడియా మార్చి 23:ఎండపల్లి:**బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గకరణను చట్ట సభల్లో ఆమోదించిన సందర్భంగా రాజారాంపల్లి గ్రామంలోని స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో



ఏర్పాటు చేసిన సభలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పీసీసీ నాయకులకు,రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతాభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసారు, ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పత్తిపాక గ్రామం ఎక్స్ రోడ్డు నుండి ఎస్ ఆర్ గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించి, ఎస్సీ వర్గకరణను చట్ట సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించడం గొప్ప విషయం అని, బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే అని రా అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, మార్చి 23, మేడ్చల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రోడమేస్త్రి నగర్ లో షేక్ నయాబ్ రసూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూరోడమేస్త్రి నగర్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం ప్రజలు ఉపవాసాలు ఉంటూ అల్లా ఆశీస్సులు పొందుతారని కొనియాడారు. అల్లా అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు,తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ నయాబ్ రసూల్,ఖాదర్, జమీల్, మహమ్మద్ అఫ్రోజ్, సాజిద్, ముబాబషీర్, ఖదీర్, బాబ్బ,ఆజార్,ముస్లిం సోదరులు, కాలానివాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మాదారం ఏజీసీఎం చర్చిలో ఉచిత వైద్య శిబిరం

**టీ మీడియా, మార్చి 23,సింగరేణి)కారేపల్లి):** కారేపల్లి మండలం మాదారం ఏజీసీఎం చర్చి ప్రాంగణంలో ఆదివారం ఖమ్మం పట్టణానికి చెందిన అభయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దైవ వర్తమానికులు ఎం.ఏలియా ఆధ్వర్యంలో అభయ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, చిన్నపిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో ప్రముఖ వైద్యులు సుదానా సిద్ధార్థ, పరకాల రాము గౌడ్, బాలకృష్ణయ్యలు గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఏలియా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరం ఉన్నవారిని ఖమ్మం తరలించి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్, జాన్ వెస్లీ(కాసాని శ్రీనివాస రావు) సత్యపాల్, థామస్, సైమాన్ తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్లోముఖ్యఅతిథిగా కొల్లన్ హనుమంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 23, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి లో బాచుపల్లి లో హరి హర ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో జెరిగిన ఇంటర్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ లో ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి లిఅందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావని పెంపొందించి,శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమని అన్నారు. యువతతో క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్న రెడ్డి , నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ,కోలన్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.



## కోల్ ట్రాన్స్ పోర్టర్స్ నూతన కమిటీ ఎన్నిక

**టి మీడియా, మార్చి 23, పినపాక ప్రతినిధి:** మణుగూరు లోని కిన్నెర కళ్యాణమండపంలో ఆదివారం కోల్ ట్రాన్స్ పోర్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా ముసునూరి చందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ గా మాదాడి రాజేష్, సెక్రటరీగా అన్నమనేని ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా దిలీప్ కుమార్, కోశాధికారిగా కె ఆర్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## నీటిలో మునిగి యువకుడు మృతి

**టీ మీడియా మార్చి 23:వెల్గటూర్:** మండలం పుణ్యక్షేత్రం అయిన కోటిలింఘాల గోదావరి పుణ్య స్నానానికి వచ్చిన భక్తుడు ప్రమాదవశత్తూ నీటిలో మునిగి మృతి చెందిన యువకుడు, ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కరీంనగర్ కు చెందిన శ్రీమంతుల విగ్నేష్ తండ్రి,లక్ష్మినారాయణ,32,కులం వడ్రంగి,మృతుని భార్య శ్రీలత ఇచ్చిన సమాచారం మేరకుతన భర్త నదిలో ఈత కొడుతూన్నాడని,అనుకునే లోపే చూస్తుండగానే నీటిలో మునిగి మృతి చేందాడని, భోరున విలపిస్తూ,మృతుని భార్య శ్రీమంతుల శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై రాపల్లి ఉమాసాగర్ తెలిపారు.



## కారేపల్లిలో సీపీఐ(ఎం) కాగడాల ప్రదర్శన

**టీ మీడియా, మార్చి 23,సింగరేణి(కారేపల్లి):** బ్రిటిష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి ఉరి కొయ్య నెక్కిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం కారేపల్లిలో సీపీఐ(ఎం) కాగడాల ప్రదర్శన నిర్వహించింది. భాగం రామ నరసయ్య భవన్ నుండి కాగడాల ప్రదర్శన ప్రారంభమై బస్టాండ్ సెంటర్ కు చేరింది. దేశం కోసం యువకులైన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడారని వారు పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర నాయకులు వజ్జా రామారావు, తలారి దేవ ప్రకాష్, ముండ్ల ఏకాంబరం, అన్నవరపు కృష్ణ, ముక్క సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

- కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 23, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 2 వార్డ్ జి.పి.ఆర్ లేఔట్ లో మౌలిక సదుపాలయాలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆదివారం రోజు వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరబాబు గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమ్యసలు పై వినతిపత్రం ఇచ్చి వినపించుకోగా అంతరం హన్మంతన్న సదరు కమీషనర్ గారితో మాట్లాడి వీలైనంత త్వరలో సీసీ రోడ్ మరియు డ్రైనేజీ స్పెషల్ ఫండ్స్ ద్వారా వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ,కోలన్ జీవన్ రెడ్డి ,అంబ రెడ్డి, రాకేష్ రెడ్డి ,కాలనీ వాసులు పాల్గొన్నారు.



## పోరాట యోధుడు భగత్ సింగ్..

- ఎర్రంశెట్టి శ్రీనివాసరావు

**టీ.మీడియా.మార్చ్23.చింతూరు,,** స్వాతంత్ర సమర యోధుడు కామ్రేడ్ భగత్ సింగ్ శ్యామల వెంకట్ రెడ్డి భవనంలో ఆదివారం నాడు ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థి,యువతకు భగత్ సింగ్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు,, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్. మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్. పోడియం లక్ష్మణ్. మల్లం సుబ్బమ్మ. మాజీ జడ్పిటిసి ముర్రం రంగమ్మ . మడకం చిన్నయ్య. కారం సుబ్బారావు. చింత రాంబాబు. పల్లపు పెద్ద రాములు. పి. సుబ్బారావు కలములు మల్లేష్. సవలం పంతులు. తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం పునరావాసం చెల్లించాలి

- 26న ఐటిడిఏ వద్ద ధర్నా
- మండల కార్యదర్శి పల్లపు వెంకట్

**టీ.మీడియా.మార్చ్23.చింతూరు:** సిపిఎం చింతూరు మండల కమిటీ ఆదివారం నాడు చింతూరు మండల పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిల సమావేశంలో మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రానికి జీవనాడి విభజన హామీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించడం ప్రకటనలు చేయటం మాత్రమే జరుగుతుంది కానీ త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పరిహారం పునరావాసం కల్పించడంలో శ్రద్ధ పెట్టడం లేదని 20 ఏళ్ల కాలంలో ప్రభుత్వాలు ప్రధానులు ముఖ్యమంత్రులు మార్పులు జరిగిన నిర్వాసితులకు మాత్రం న్యాయం జరగడం లేదని కేవలం గ్రామసభలు నిర్వహణతో ఉన్న మభ్యపెడుతున్నారు, తప్ప నేటికీ పునరావాసం పై స్పష్టత లేదని తక్షణమే నిర్వాసితులకు పునరావాసం పరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు హామీల అమలు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతూ మార్చి 26న బుధవారం నాడు చింతూరు ఐటిడిఏ వద్ద నిర్వాసితులు ప్రజానీకం పెద్ద ఎత్తున కదిలి వచ్చి తమ యొక్క సమస్యలతో కూడినటువంటి నిరసనను అధికారుల దృష్టికి తీసుకురావడం కోసం ప్రజానీకం కదిలి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, మండల నాయకులు పోడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, మడకం చిన్నయ్య, చింతా రాంబాబు, కారం సుబ్బారావు, ముర్రం రంగమ్మ, పల్లపు పెద్ద రాములు, పాండు సుబ్బారావు, సుడి రాజయ్య, సవలం పంతులు, కూర భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## భావితరాలకు స్ఫూర్తి సర్దార్ భగత్ సింగ్

**టీ మీడియా,మార్చి 23,గోదావరిఖని :** సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని లో అఖిల భారత యువజన విద్యార్థి సమాఖ్య రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక భాస్కరరావు భవన్ నుండి చౌరస్తా వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్,జిల్లా మాజీ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్,సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం మాట్లాడరు. కాగడాల ప్రదర్శన జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మనస్ కుమార్, రంగు శ్రీను,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం,తాళ్లపల్లి సురేందర్,మడికొండ ఓదామ్మ,ఆసాల రమ, శనిగరపు చంద్రశేఖర్, రాణవేణి సుధీర్ కుమార్, పడాల కనకరాజ్,మల్లేష్, గుడిసెల నరేష్,సోహెల్, వెంకట్ రెడ్డి,భాస్కర్, నాగరాజు,రేణుక, తిరుమల,ఏడుకొండల రాజమ్మ,సుజాత తదితరులు పాల్గొన్నారు.



## అమరుల త్యాగాలతోనే స్వేచ్ఛ స్వాతంత్రయం

**టి మీడియా, మార్చి 23, పినపాక ప్రతినిధి:** అమరుల త్యాగాలతోనే పరాయి దేశ పాలన నుంచి విముక్తి పొంది, భారతదేశ పౌరులు స్వేచ్ఛ స్వాతంత్ర్య వాయువులు పీల్చుకున్నారని, స్వాతంత్రోద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన ఆ మహనీయులకు దేశ పౌరులు ఎప్పటికీ రుణపడి ఉంటారని, అలాంటి మహనీయులలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ లు ప్రముఖులని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న అన్నారు. షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల అమరత్వం పొందిన రోజును పురస్కరించుకొని, ఆదివారం సాయంత్రం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో వందల మంది సిపిఎం పార్టీ శ్రేణులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్,దడిగల వెంకన్న,నట్టి శంకరయ్య,సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు.



## భగవద్గీత విజయోత్సవ వేడుకలు

**టీ మీడియా ,మార్చి 23 ,మంథని :** ఆధ్యాత్మిక ఉత్సాహంతో గొప్ప ప్రదర్శనలో, మంథనిలోని భగవద్ గిత విజయోత్సవ్ షోబాయత్రాను ఆదివారం ఉదయం 8:30 గంటలకు ప్రారంభించారు, శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయం నుండి అద్భుతమైన ఉరేగింపు ఉంది. పట్టణం యొక్క ప్రధాన వీధుల గుండా ప్రారంభమైన ఉరేగింపు, “హరే రామా హరే కృష్ణ” యొక్క జపంతో ప్రతిధ్వనించింది. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు రేగింపులో చేరారు, వాతావరణాన్ని భక్తితో నింపారు. రేగింపు ఉదయం 10:00 గంటలకు శ్రీ న్రిసింహ శివ కిరణ్ గార్డెన్స్ చేరుకుంది. భగవద్ గీతకు చెందిన భారీ సామూహిక పరాయణ జపం శివుడు కిరణ్ గార్డెన్స్ వద్ద తలేంగాణ రాష్ట్రం సనాతనా ధర్మ సమితి, శ్రీ సీతారామ సేవా సదన్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎటువంటి అంతరాయాలు లేకుండా జరిగింది, ఆర్గనైజింగ్ కమిటీ యొక్క ఖచ్చితమైన ప్రణాళికకు కృతజ్ఞతలు. ఐటి, శాసన వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు మరియు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అతను ఈ సంఘటన యొక్క ప్రత్యేకతను హైలైట్ చేశాడు, మెంట్రుపురం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందని, 665 రోజుల భగవద్గిత పరాయణను 665 గృహాలలో ఆతిథ్యం ఇచ్చాడు. పరాయణలో పాల్గొన్న వారందరి జీవితాలు ఆశీర్వదించబడిందని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, మంత్రి పరేయనాలో పాల్గొన్నవారికి మెమెంటోలను సమర్పించారు . సందర్శించే స్వామిస్ తల్లులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గమనించింది, వారు తమ రికార్డులను రికార్డ్ చేయడం ద్వారా విజయాన్ని అంగీకరించారు. ప్రముఖ వక్తలలో ఆచార్య కాసిరెడి వెంకట రెడ్డి, విశిష్ట అతిథి సి.ఎల్. విజయ్ రాజ్, మరియు అనేక ఇతర అతిథులు. భగవద్గీత యొక్క గొప్పతనం గురించి ఎనిమిది మంది స్వామిజిలు భక్తులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సామూహిక గీత పరాయణ ఉంది, పాల్గొనేవారు భక్తిలో మునిగిపోయారు. హాజరైన వారందరికీ అన్నాదనం ఉచిత భోజనం నిర్వహించబడింది, ఎవరూ లేకుండా వెళ్ళకుండా చూసుకోవాలి. ఈ సంఘటన యొక్క విజయానికి దోహదపడిన పెద్ద ఓటుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. పర్వతి ఉపాధ్యాయుడు, కొంజార్ల ఉషరణ్, ??రమదుగు శ్రీరాములు, రమదగు ప్రభుకర్, అవదనులు శ్రీనివాస్, బొబ్బిలి శ్రీధర్, దుద్దిల్ల మారుతి, లోక్ సతీదేవి, ఒర్వాడి ఈ కార్యక్రమంలో కోటా శ్రీనివాస్, మెదగోని రాజమౌలి గౌడ్ పాల్గొన్నారు.



## ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు

**టీ మీడియా,మార్చి 23,గోదావరిఖని :** భగత్ సింగ్ రజ్ గురు సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాల కాగడాలతో ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తాలో ఘనంగా వారికి నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె సాగర్ మాట్లాడుతూ... సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని యుక్త వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన యువ కిశోరాలు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ అని వారి యొక్క స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని నేటి మతోన్మాద శక్తులైన బిజెపి ఆర్ఎస్ఎస్ వక్రీకరిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గోదావరిఖని పట్టణ కార్యదర్శి మహేశ్వరి, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అట్ల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన శ్రీనివాస్ యాదవ్,సిపిఎం కమిటీ నాయకులు సారన్న, కుమారస్వామి,నాగమణి నాయకులు మహేందర్, సంతోష్ అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.




## ఉగాది బ్రహ్మోత్సవాలు

**- కిటకిటలాడుతున్న శ్రీశైలం**

**టీ మీడియా, మార్చి 23, శ్రీశైలం :** శ్రీశైల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం వారాంతపు సెలవు కావటం, ఉగాది బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండటంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. శ్రీగిరులు శివనామ స్మరణతో మార్మోగుతున్నాయి. ఆలయం వద్ద క్యూ కాంప్లెక్స్?లు నిండిపోయాయి. ఐదు రోజులు స్పర్శ దర్శనాలు రద్దు : శ్రీశైల క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈనెల 27 నుంచి 31 వరకు శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు స్పర్శ దర్శనాలు నిలిపివేయనున్నారు. స్పర్శ దర్శనాలు చేసుకోవాలనుకునే భక్తులు వారం రోజుల ముందు నుంచే శ్రీశైలానికి క్యూ కట్టారు. ఓ వైపు వారాంతాల్లో వచ్చే భక్తులు, మరోవైపు స్పర్శ దర్శనార్థం వచ్చే భక్తులతో శ్రీగిరులు కిక్కిరిసిపోయాయి. పాతాళగంగలో పుణ్యస్నానాలు : ఏటా ఉగాది బ్రహ్మోత్సవాల్లో కన్నడ భక్తులే అధిక సంఖ్యలో పాల్గొంటారు. కర్నాటక నుంచి కర్నూలు, నంద్యాల జిల్లాల మీదుగా నల్లమల అటవీ ప్రాంతం గుండా కాలి నడకన శ్రీశైలం చేరుకుంటారు. భక్తి శ్రద్ధలతో పాదయాత్ర చేస్తారు. వీరి పాదయాత్ర వారం రోజుల ముందు నుంచే ప్రారంభమైంది. కాలి నడక భక్తుల కోసం కైలాసద్వారం - భీముని కొలను మార్గంలో 6 చోట్ల మంచి నీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి దర్శనాల కోసం బారులు తీరారు. కిలోమీటర్ల మేర వాహనాలు : దోర్నాల, తెలంగాణ వైపు నుంచి వందల సంఖ్యలో వాహనాలు రావడంతో ట్రాఫిక్ స్తంభించింది. శ్రీశైలం ముఖద్వారం నుంచి కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయాయి. భక్తుల తాకిడి ఎక్కువ కావడం వల్లే ట్రాఫిక్ సమస్య తలెత్తినట్లు దేవస్థానం అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్ లో చిక్కుకున్న భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు, క్యూ కాంప్లెక్స్ లు నిండిపోయాయి. అధికారులు అల్పాహారం, మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నారు. మల్లన్న దర్శనానికి 5 గంటలకు పైగా సమయం పడుతుందని వెల్లడించారు.



## ఇన్నర్ రింగ్‌రోడ్డు పనులకు మోక్షం

**-ఏప్రిల్ నుంచే పనులు ప్రారంభం**

**టీ మీడియా, మార్చి 23, గుంటూరు:** ట్రాఫిక్ సమస్యలు తీర్చే మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డుని వీలైనంత త్వరగా అందుబాటులోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కార్యచరణను రూపొందిస్తోంది. ఇప్పటికే గత ఆరేళ్లుగా నిలిచిపోయిన మూడో దశ పనుల కోసం నిధులను కేటాయించింది. గత టీడీపీ హయాంలో విజయవాడ - గుంటూరు మార్గంలోని ఆటోనగర్ వద్ద నుంచి గుంటూరులోని ఆర్డీవో కార్యాలయం వరకూ రెండు దశల్లో నిర్మించిన ఆరు కిలోమీటర్ల రోడ్డు అందుబాటులోకి వచ్చింది. 2019లో ఈ రోడ్డుని పేరేచర్ల కూడలికి కలిపేందుకు వీలుగా పలకలూరు వరకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బీటీ రోడ్డుతో పాటు కల్వర్టులు, డ్రైయిన్ నిర్మాణం కోసం రూ.33 కోట్లుగా అంచనా వేశారు. దీని కోసం స్వర్ణ భారత్? నగర్‌లో సుమారు 180 ఇళ్లు తొలగించాల్సి ఉంది. కానీ గత వైఎస్సార్సీపీ సర్కార్ చొరవ చూపకపోవడంతో పనులు ఎక్కడికక్కడ పూర్తిగా నిలిచిపోయాయి. ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ పనులు పూర్తైతే పల్నాడు జిల్లాలోని మాచర్ల, నరసరావుపేట సహా కర్నూలు, అనంతపురం, హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు విజయవాడ వెళ్లేందుకు సమయం, దూరం తగ్గుతుంది. మరోవైపు గుంటూరు నగరంలోనూ ట్రాఫిక్ సమస్య ఉండదు. దీంతో ఈ రహదారి నిర్మాణం త్వరగా చేపట్టాలని సంకల్పించిన కూటమి సర్కార్ ఆ దిశగా చర్యలు చేపట్టింది. ఎమ్మెల్సీ కోడ్ వల్ల రోడ్డు పనులు ప్రారంభించేందుకు కొంత ఆలస్యమైందని నగర పాలక కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ పనులు జరుతున్నాయని ఏప్రిల్‌లో రహదారి నిర్మాణం ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నట్లు వివరించారు. గత ఐదేళ్లూ వైఎస్సార్సీపీ రోడ్డుని పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని స్థానికులు చెబుతున్నారు. కూటమి సర్కార్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# తెలంగాణలో మళ్లీ బర్డ్ ఫ్లూ

## కోళ్లను పూడ్చేసిన అధికారులు

**టీ మీడియా,మార్చి23, హైదరాబాద్ :** తెలంగాణలో బర్డ్ ఫ్లూ మరోసారి విజృంభిస్తోంది. గత నెలలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. కోళ్లఫామ్ యాజమానులను, ప్రజలను అప్రమత్తం చేసింది. తద్వారా అధికారులు బర్డ్ ఫ్లూ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అయితే, కొద్దిరోజులకే బర్డ్ ఫ్లూ ప్రభావం తగ్గిపోవటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. తాజాగా %ొ% మరోసారి రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వైరస్ విజృంభిస్తోంది.. వరుసగా లక్షలాది కోళ్లు బర్డ్ ఫ్లూ వైరస్ కారణంగా మృత్యువాత పడుతున్నాయి. యాదాద్రి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి మండలం ధోతిగూడెంలోని ఓ కోళ్లఫామ్ లో ఇటీవల వందల కోళ్లు చనిపోయాయి. విషయం తెలుసుకున్న వెటర్నరీ అధికారులు శాంపిల్స్ ను సేకరించి ల్యాబ్ కు పంపడంతో బర్డ్ ఫ్లూగా నిర్ధారణ అయింది. దీంతో అధికారులు రెండు రోజుల క్రితం సుమారు 40వేల కోళ్లను చంపేసి సంచుల్లో ప్యాక్ చేసి అనంతరం గొయ్యితీసి పూడ్చేశారు. ఫాంలోని దాదాపు 20వేల కోడిగుడ్లను, కోళ్లకు సంబంధించిన వ్యర్థాలను కూడా గొయ్యిలో పూడ్చిపెట్టారు. కోళ్ల ఫామ్ లో ఉన్న దాణాను సీజ్ చేశారు. అయితే, తాజాగా.. నల్గొండ జిల్లాలోనూ బర్డ్ ఫ్లూతో లక్షలాది



కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఏపూరు గ్రామ పంచాయతీ పరిధిలో రెండు లక్షలకుపైగా ఉండే ఓ కోళ్ల ఫారంలోని గుడ్లు ఉత్పత్తి చేసే కొన్ని కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ కోళ్ల ఫామ్ లో గత మూడు రోజుల నుంచి కోళ్లు మృతి చెందుతుండగా పశువైద్య శాఖ అధికారులు వైద్య పరీక్షలు చేశారు. మృతి చెందిన కోళ్ల శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించి పరీక్షించడంతో బర్డ్ ఫ్లూ వ్యాధితోనే కోళ్లు మృతి చెందినట్లు తేలింది. దీంతో ఫారంలోని మిగిలిన కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకకముందే వాటిని పూడ్చివేశారు. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఫామ్ కు మూడు కిలో మీటర్ల వరకు వ్యాధి ప్రభావిత జోన్ గా ప్రకటించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నమోదైన మూడు బర్డ్ ఫ్లూ కేసులు ఉమ్మడి నల్గొండ జిల్లాలోనివే కావటంతో చికెన్ ప్రియులు, ఫౌల్ట్రీ ఫారాల యాజమానులు భయాందోళనకు గురవుతున్నారు. ఇదిలాఉంటే.. గత నెలలో చౌటుప్పల్ మండలం నేలపట్లలో రాష్ట్రంలోనే మొదటి బర్డ్ ఫ్లూ కేసు నమోదైంది. ఉమ్మడి నల్గండ జిల్లా హైదరాబాద్ కు సమీపంలో ఉంది. ఇక్కడి ఫౌల్ట్రీ ఫారాల నుంచే పెద్దెత్తున చికెన్ హైదరాబాద్ లోని పలు ప్రాంతాలకు సరఫరా అవుతుంది. ఈ క్రమంలో గత నెలలో హైదరాబాద్ లో చికెన్ విక్రయాలు భారీగా తగ్గిపోయాయి. ఇటీవల బర్డ్ ఫ్లూ ప్రభావం తగ్గడం, రంజాన్ మాసం కావడంతో చికెన్ విక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మళ్లీ బర్డ్ ఫ్లూ విజృంభిస్తుండటంతో పౌల్ట్రీ యాజమానులు దిక్కుతోచని స్థితిలో ఉండగా.. చికెన్ ప్రియులు ఆందోళ చెందుతున్నారు.

# నకిలీ పోలీసుల చెకింగ్

## - రూ.5లక్షలు లూటీ

**టీ మీడియా, మార్చి 23, సికింద్రాబాద్ :** సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలో పోలీస్ వేషం వేసి ఇద్దరు వ్యక్తులు దారి దోపిడీకి పాల్పడ్డారు. తనిఖీలంటూ నమ్మించి ఓ సంస్థలో ఆఫీస్ బాయ్‌గా పని చేస్తున్న అరుణ్ అనే వ్యక్తి నుంచి రూ.5 లక్షలు దోచుకున్నారు. ఈ ఘటన శనివారం రాత్రి బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.




**పోలీసు తనిఖీలంటూ**

వివరాల్లోకెళ్తే అరుణ్ అనే వ్యక్తి సికింద్రాబాద్‌లోని ఓ సంస్థలో ఆఫీస్ బాయ్‌గా పని చేస్తున్నాడు. తను పని చేసే బ్రాంచ్ మేనేజర్ బిక్రమ్ బెహెరా సుచిత్రలో నివాసం ఉంటున్న అసిస్టెంట్ మేనేజర్ సత్య పాండాకు రూ.5 లక్షలు ఇచ్చేందుకు పంపించాడు. శనివారం రాత్రి 10 గంటల సమయంలో ఎంఎంఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న సర్వీస్ రోడ్డులో వెళ్తున్నాడు. పోలీస్ డ్రెస్?లో తనిఖీల పేరుతో ఇద్దరు వ్యక్తులు అరుణ్ వాహనాన్ని ఆపారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ చూపించమంటూ అడిగారు. అతని దగ్గరున్న బ్యాగును తనిఖీ చేయగా ఐదు లక్షల రుపాయలు ఉన్నట్లు గుర్తించి వాటి పత్రాలు అడిగారు. మేనేజర్ ఇచ్చి పంపించారని చెప్పగా పట్టించుకోలేదు.

**రూల్స్ మాట్లాడి పరార్**

పత్రాలు లేనందున మీ యజమానిని పోలీస్ స్టేషన్‌కు తీసుకుని రావాలని చెప్పి ఆ డబ్బులు తీసుకున్నారు. అరుణ్‌ను అక్కడి నుంచి పంపించేశారు. డబ్బులు తీసుకున్న ఇద్దరు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ విషయాన్ని మేనేజర్‌కు చెప్పిన అరుణ్, వారితో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా వాళ్లు నకిలీ పోలీసులు అని తేలింది. దీంతో మేనేజర్ బిక్రమ్ బెహెరా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలి చుట్టు పక్కల ప్రాంతాల్లోని సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు. పోలీస్ వేషం వేసిన వ్యక్తుల గురించి అన్ని కోణాల్లో ఆరా తీస్తున్నారు.

# ఈసారి భద్రాచలంకి వరద ముంపు.?

## గతేడాది కట్టుబట్టలతో వెళ్లిన ప్రజలు

### - ఆర్థిక ప్రతిబంధకాలతో ఆగిన కరకట్ట పనులు

**టీ మీడియా, మార్చి 23, భద్రాచలం ప్రతినిధి :** భద్రాచలం వాసులకు ఈసారీ వరద ముంపు తప్పేలా కనిపించడం లేదు. గతేడాది గోదావరి ఉగ్రరూపంతో కట్టుబట్టలతో తరలి వెళ్లిన ప్రజలు మళ్లీ అవే కష్టాలు అనుభవించాల్సి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు. వరదపోటు నుంచి కాపాడేందుకు చేపట్టిన కరకట్ట నిర్మాణం పూర్తికాకపోవడమే ఇందుకు కారణం. అధికారుల సమన్వయ లోపం, ఆర్థిక ప్రతిబంధకాలు కారణమేదైనా పనులు అసంపూర్తిగానే దర్శనిస్తున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు భద్రాచలం పట్టణవాసులకు కంటిమీద కునుకు ఉండదు. ఏటా జూలై, ఆగస్టులో విరుచుకుపడే గోదావరి వరదలతో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతారు. కట్టుబట్టలతో శిబిరాలకు తరలివెళ్లాల్సిన దుస్థితి.


**ఎక్కడి పనులు అక్కడే**

ఇలా ఏటా ముంచెత్తే గోదావరి వరద నుంచి భద్రాచలం పట్టణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కరకట్ట పొడిగింపు పనులకు శ్రీకారం చుట్టింది. పాత కరకట్ట తర్వాత ఉన్న శాంతినగర్, సుభాష్ నగర్, కూనవరం రోడ్డు కాలనీ ఏటా ముంపునకు గురవుతున్నాయి. ఈ వరద కష్టాల నుంచి శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో రూ.38 కోట్లతో పనులు చేపట్టారు. గతేడాది 700 మీటర్ల పొడవు, 11 మీటర్ల ఎత్తు అంచనాతో ప్రారంభమైన కరకట్ట పనులు జూన్ నాటికి పూర్తికావాల్సి ఉంది. ఇప్పటివరకు 40 శాతం కూడా పూర్తి కాలేదు. నెలలుగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి.

భద్రాద్రి ప్రజలందరూ భయాందోళనలకు గురవుతున్నారు. జూన్?, జూలై కల్లా గోదావరి వరదలు వస్తే మా పరిస్థితి ఏంటి అని ఈ కరకట్ట నిర్మాణం చేయలేదని ప్రజలందరూ భావిస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన కరకట్ట నిర్మాణం చేసి ప్రజల్లో ఆ అపోహలు తొలిగించాల్సిందిగా కోరుతున్నాం. వరదలు వచ్చినప్పుడు పునరావాస కేంద్రాల పేరుతో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఆ డబ్బులేవో ఈ కరకట్టపై ఖర్చు చేసి పూర్తి చేస్తే ప్రతి సంవత్సరం ఈ పునరావాస కేంద్రాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండదు" – స్థానికులు

**పనుల్లో తీవ్ర జాప్యం**

భద్రాచలం శివారులోని కూనవరం రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న కరకట్ట పొడిగింపు పనులు ప్రారంభంలో వేగంగానే జరిగాయి. మంత్రులు సమీక్షలు, పరిశీలనలతో నిర్దేశిత సమయానికే పూర్తవుతాయని భావించారు. కానీ ఆరు నెలలుగా పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతూ చివరకు పూర్తిగా నిలిచిపోయాయి. నీటిపారుదల, జాతీయ రహదారుల శాఖల మధ్య సమన్వయ లోపం, డిజైన్ల మార్పు పనులకు అడ్డంకిగా మారాయి. భద్రాచలం నుంచి కూనవరం వెళ్లే జాతీయ రహదారిపై పట్టణ శివారులో ఉన్న సరస్వతీ శిశు మందిర్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రతిబంధకంగా మారింది. దీంతో రోడ్డుకు ఇరువైపులా చేపట్టిన పనులు నిలిచిపోయాయి. ఫలితంగా రానున్న వర్షాకాలంలోనూ సుభాష్‌నగర్, శాంతినగర్, సీఆర్?పీఎఫ్? క్యాంపు పరిసర ప్రాంతాలకు



ఫైల్ ఫోటో

గోదావరి ముంపు తప్పేలా లేదని కాలనీలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలానికి మూడు నెలలే గడువు ఉండటంతో ఇప్పటి నుంచైనా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడితేనే కొంతలో కొంతైనా పట్టణ వాసులు ధీమాగా ఉండగలరు. లేకపోతే వరద భయంతో కంటి మీద కునుకులేకుండా గడపాల్సిందేనని ప్రభావిత కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

# బైక్‌ను ఢీకొన్న లారీ..

## తల్లీకొడుకు మృతి

**టీ మీడియా,మార్చి23, అశ్వారావుపేట :** బైక్‌ను లారీ ఢీకొనడంతో తల్లి కొడుకు మృతి చెందిన ఘటన ఎన్‌టీఆర్ జిల్లా తిరువూరు మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముష్టికుంట్ల గ్రామానికి చెందిన అరిసేపల్లి సరస్వతి (70) తన కుమారుడు కృష్ణ (53)తో కలిసి బైక్‌పై ఆదివారం ఖమ్మం జిల్లా, అశ్వరావుపేట మండలంలోని తమ బంధువుల ఇంట్లో జరిగే ఫంక్షన్‌కి బయలుదేరారు. దమ్మపేట వద్ద అశ్వారావుపేట వెళ్లే జాతీయ రహదారిపై గాంధీనగర్ గ్రామం వద్ద బైక్‌ను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో తల్లీ కొడుకు








అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సరస్వతికి భర్త, కుమార్తె ఉన్నారు. కృష్ణకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. తల్లీకొడుకుల మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘనవిజయం

## 44 పరుగుల తేడాతో ఓడిన రాజస్తాన్ రాయల్స్

**టీ మీడియా,మార్చి23, హైదరాబాద్:** ఉప్పల్ స్టేడియం రాజస్తాన్ రాయల్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. గెలుపు కోస సంజుశాంసన్ 65, ధృవ్‌జురెల్ 70 పోరాటం సరిపోలేదు. సరైన సమయంలో వికెట్లు తీస్తూ రాజస్తాన్ రాయల్స్ బ్యాటర్లను ఎస్‌ఆర్‌హెచ్ బౌలర్లు అడ్డుకున్నారు. హెట్‌మేయర్ 42 , శుభందుబే 34 పరుగులు చేసి రాణించారు. జైశ్వాల్ 1, రియాన్ పరాగ్ 4, నితిష్ రాణా 11 పరుగులు చేసి విఫలమయ్యారు. ఎస్‌ఆర్‌హెచ్ బౌలర్లలలో హర్షల్ పటేల్ 2,సమర్‌జిత్ సింగ్ 2 వికెట్లు తీయగా, జంపా, షమీ తలో వికెట్ దక్కించుకున్నారు. తొలుత హైదరాబాద్ బ్యాటర్లు దంచికొట్టారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఎస్‌ఆర్‌హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటర్లలో ఇషాన్ కిషన్ 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లతో 106 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ట్రావిస్ హెడ్(67) హాఫ్ సెంచరీతో మెరవగా.. క్లాసెన్(34), నితీశ్ కుమార్(30), అభిషేక్‌శర్మ 24, క్లాసెన్ 34 పరుగులతో రాణించారు. రాజస్తాన్ బౌలర్లలో ఆర్చర్ 4 ఓవర్లలో 76 పరుగులు ఇచ్చి వికెట్ కూడా దక్కించుకోలేకపోయాడు. తుషార్ దేశ్‌పాండే 3 వికెట్లు పడగొట్టగా.. థీక్షణ 2, సందీప్ శర్మ ఒక్క వికెట్ సాధించారు.



# రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు

## -ముగ్గురు మృతి

**టీ మీడియా, మార్చి 23, భద్రాద్రి కొత్తగూడెం :**జిల్లా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామ శివారులో సత్తుపల్లి – అశ్వారావుపేట జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది . జాతీయ రహదారిపై ఎదురెదురుగా లారీ ,డీసీఎం వ్యాను ఢీకొన్నాయి . ఈ ఘటనలో నాగాలాండ్ కు చెందిన డీసీఎం వ్యాన్ డ్రైవర్ మృతి చెందగా , మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి .రోడ్డుకు అడ్డంగా వాహనాలు పడిపోవటంతో ఇరువైపులా 5 కిలోమీటర్ల మేర వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి .



**గాంధీనగరం వద్ద..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గాంధీనగరం జాతీయ రహదారిపై లారీ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో భార్యా భర్తలు ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు . మృతుల వివరాలు తెలియాల్సి వుంది .

**ఉరి వేసుకుని యువకుడు మృతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని పార్కెలగండి లో కొండ్రు శివ (18) అనే యువకుడు ఆదివారం తెల్లవారుఝామున ఉరివేసుకుని ఆత్మహత్య వివరాలు తెలియాల్సి వుంది

# ఆత్మీయత.... మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కొత్తగూడెం క్లబ్ లో కొత్తగూడెం నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్
- 1000మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు





**టీ మీడియా,మార్చి23, కొత్తగూడెం :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొత్తగూడెం క్లబ్ లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1000మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%ొ% ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.